RNI-TELTEL/2017/72695

26 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :203

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## 30వ తేదీలోపు పార్టీ విలీనంపై నిర్ణయం

అక్టోబర్ రెండో వారం నుంచి ప్రజల మధ్య ఉండేలా కార్యాచరణ

పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యం ఉంటుందన్న షర్మిల




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్టీపీ విలీనం పై ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్టీపీ విలీనంపై సెప్టెంబరు 30 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒక వేళ విలీనం చేయకపోతే తెలంగాణ ఎన్నికల్లో సొంతంగానే బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో వైఎస ఆర్టీపీ విలీనం కాకుంటే..తెలంగాణ ఎన్నికల్లో 119 స్థానాల్లోనూ పోటీ చేస్తామని వైఎస్ షర్మిల తెలిపారు. అక్టోబరు రెండోవారం నుంచి ప్రజల మధ్య ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పార్టీ కార్యవర్గం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.., పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని షర్మిల హామీ ఇచ్చారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని వైఎస్ఆర్టీపీ కార్యాలయంలో షర్మిల అధ్యక్షతన పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మొత్తం 33 జిల్లాల నుంచి పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు ఈ మీటింగ్ కు హాజరయ్యారు. పార్టీ విలీనం, ఎన్నికల వ్యూహంపై ప్రధానంగా చర్చించారు.

## హుస్సేన్ సాగర్ లో మట్టి వినాయకులు

# మాత్రమే నిమజ్జనం

వినాయక నిమజ్జనాలకు హైకోర్టు కీలక సూచన

ట్యాంక్ బండ్ పై పీవోపీ విగ్రహాలు నిమజ్జనం చేయొద్దని ఆదేశం

కృత్రిమ కొలనుల్లోనే చేయాలని స్పష్టం చేసిన హైకోర్టు

గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జంటనగరాల్లో వినాయక నిమజ్జనానికి సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ట్యాంక్ బండ్ పై పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దని స్పష్టం చేసింది. ఈ విషయంలో గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. పీవోపీ విగ్రహాల నిమజ్జనానికి కృత్రిమ కొలనులు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చూడాలని, పీవోపీ విగ్రహాల నిమజ్జనం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సీపీకి సూచించింది. ఈ ఏర్పాట్లకు సంబంధించి, అమలు చేసిన విధానానికి సంబంధించి కోర్టుకు నివేదిక సమర్పించాలని పేర్కొంది. జంటనగరాల్లోని పీవోపీ విగ్రహాలను ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనుల్లోనే చేయాల ని హైకోర్టు మరోమారు స్పష్టం చేసింది.

## కిలో కంది పప్పు రూ.200..

కెనడాతో వివాదమే కారణమా..?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ధరల మంట మామూలుగా లేదు. ఒకటి తగ్గితే.. మరొకటి పెరుగుతుంది. మొన్నటికి మొన్న టమాటా శారెత్తించింది. ఇప్పుడు కందిపప్పు వంతు. కిలో కంది పప్పు రిటైల్ మార్కెట్ లో 200 రూపాయలకు చేరింది. నెల క్రితం వరకు 140 రూపాయలుగా ఉన్న కిలో కిందిపప్పు.. 15 రోజుల్లోనే కిలోకు 60 రూపాయలు పెరగటం సామాన్యులను ఆందోళనకు గురి చేస్తుంది.

వివరాలు 2లో..

## బీఆరెస్‌కు బిగ్ షాక్.. కాంగ్రెస్‌లోకి కుంభం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన యాదాద్రి – భువనగిరి డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరారు. రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో కుంభం అనిల్ కుమార్ రెడ్డితో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ లోని కుంభం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డి...ఆయన్ను తిరిగి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. దీంతో కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంతగూటికి వెళ్లారు. భువనగిరి

వివరాలు 2లో..

## నీచాతి నీచంగా..బటానిల్లాగా గ్రూప్ 1 పేపర్లను అమ్ముకున్నరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర హైకోర్టు గ్రూప్ 1 రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు .. బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర సంపదను దోచుకోని , మభ్య పెట్టి అధికారం లోకి రావాలని బిఆర్ఎస్ అనుకుంటోందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకు కారణమైన యువతను బిఆర్ఎస్ గాలికొదిలేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

వివరాలు 2లో..

## బీజేపీకి అన్నాడీఎంకే రాంరాం

లోక్ సభ ఎన్నికలకు ముందు కీలక పరిణామం




- పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- ఎన్డీయే కూటమితో బంధాన్ని తెంచుకున్నట్లు ప్రకటించిన పార్టీ నేత మునుస్వామి
- అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయం వద్ద సంబరాలు

వివరాలు 2లో..

## కాంగ్రెస్ 70 నుంచి 74 స్థానాల్లో గెలుస్తుంది... గ్యారంటీ కార్డులు జాగ్రత్త!



- అధికారంలోకి వచ్చాక ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తామన్న భట్టివిక్రమార్క
- తమ మేనిఫెస్టోను చూసి కాంగ్రెస్ ఆగమవుతోందని వ్యాఖ్య
- వచ్చే ఎన్నికల్లో న్యాయం, ధర్మం గెలుస్తాయన్న టీ కాంగ్రెస్ శాసన సభా పక్ష నేత
- ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 నుంచి 74 స్థానాలు గెలుస్తుందని ఆ పార్టీ శాసన సభా పక్ష నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో తమ పార్టీ పదికి పది స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వర రావు పార్టీలో చేరాక తొలిసారి ఖమ్మం రావడంతో ఆయన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మల్లు భట్టితో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ... తాము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని తు.చ తప్పకుండా పాటిస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి బీఆర్ఎస్ ఆగమవుతోందన్నారు. బీఆర్ఎస్ చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. పేదలకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను తిరిగి అప్పజెబుతామని తెలిపారు. ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర సంపదను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల్లో న్యాయం, ధర్మం గెలుస్తాయన్నారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని, మొత్తం సీట్లు గెలుస్తామన్నారు. తాము ఇచ్చే

వివరాలు 2లో..

## తదుపరి మహమ్మారి 5 కోట్ల మందిని బలి తీసుకుంటుంది

నిపుణుల అంచనా



- డిసీజ్ ఎక్స్ వచ్చే క్రమంలో ఉందన్న ప్రచంచ ఆరోగ్య సంస్థ
- దీని కారణంగా ఐదు కోట్ల మంది ప్రాణాలు కోల్పోతారని బ్రిటన్ నిపుణుడి అంచనా
- చుట్టూ ఉన్న వైరస్ లే ప్రాణాంతకంగా పరిణమించొచ్చని విశ్లేషణ

వివరాలు 2లో..

## బోధించే విధానం ఇదేనా?

- ముస్లిం విద్యార్థికి చెంపదెబ్బ ఘటనపై సీరియస్ వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు
- పోలీసుల వ్యవహారశైలిపై అభ్యంతరాలు
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం ఉందంటూ వ్యాఖ్య
- పత్యేక ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశాలు

వివరాలు 2లో..



## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తిరస్కరించిన తమిళిసై



- గవర్నర్ తమిళిసై సంచలన నిర్ణయం, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల తిరస్కరణ
- దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించిన ప్రభుత్వం
- కొన్ని రోజుల క్రితమే బీఆర్ఎస్‌లో చేరిన దాసోజు శ్రవణ్
- ప్రభుత్వం పంపిన రెండు పేర్లను తిరస్కరించిన గవర్నర్

వివరాలు 2లో..

# కిలో కంది పప్పు రూ.200..

- మొదటి పేజి తరువాయి

కంది పప్పు దిగుమతుల్లో కెనడా, ఆఫ్రికా దేశాలే ప్రధానం. ప్రస్తుతం కెనడా దేశంతో భారత్ ఉన్న దౌత్యపరమైన విబేధాల కారణంగా.. భారతీయ మార్కెట్ లో కందిపప్పు ధరను అమాంతం పెంచేశారు హెూల్ సేల్ వ్యాపారులు. ఇప్పటికే వీసాలపై ఆంక్షలు విధించింది భారత్. ఈ క్రమంలోనే.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆంక్షలు ఉంటాయనే భయాందోళనలతో.. కెనడా దేశం నుంచి దిగుమతి చేసుకునే ఆహార, పప్పు ధాన్యాల ధరలకు రెక్కలొచ్చాయి. ముఖ్యంగా కందిపప్పు దిగుమతులపై ఎక్కువగా ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత మార్కెట్లో కందిపప్పు ధర రూ. 200 పలుకుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలోకి 8 లక్షల టన్నుల కందిపప్పు దిగుమతి కాగా%ా% అందులో 4.85 లక్షల టన్నులు కెనడా దేశం నుంచే దిగుమతి అయింది. ఈ ఏడాది జూన్ వరకు 3 లక్షల టన్నుల కందిపప్పు దేశంలోకి దిగుమతి అయింది. అందులో కెనడా నుంచి 2 లక్షల టన్నులకు పైగా పప్పు వచ్చింది.

ఈ ఏడాది పప్పు దిగుమతుల విషయంలో కెనడా నుంచి ఎక్కువగా కందిపప్పు ఎక్కువగా వచ్చిందని అగ్రి కమోడిటీ రీసెర్చ్ సంస్థ రాహుల్ చౌహాన్ స్పష్టం చేశారు. దౌత్యపరమైన విబేధాలతో దిగుమతులకు ఎలాంటి ఇబ్బంది లేదని.. వ్యాపారులు ధరలు పెంచొద్దని కోరుతున్నారాయన.

2023 ఏప్రిల్-జూన్ కాలంలో కెనడా నుండి భారతదేశం సుమారు 0.95 లక్షల టన్నుల పప్పు, ఇతర కాయ ధాన్యాలను దిగుమతి చేసుకుంది. ప్రస్తుతం భారత్, కెనడా దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఇబ్బందులు కందిపప్పు దిగుమతిపై ప్రభావం చూపిందని వ్యాపారులు చెబుతున్నారు. దీని వల్లే ధరలు పెరిగాయని చెబుతున్నారు. ఇప్పటి వరకు భారత్, కెనడాల మధ్య జరుగుతున్న వివాదంతో అక్కడ నివసించే భారతీయులే ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు కందిపప్పు దిగుమతిపై ఆ ప్రభావం చూపడంతో.. అది సామాన్యులపై పడనుంది. ఏది ఏమైనప్పటికి కందిపప్పు ధర రోజు రోజుకు పెరగడం అనేది సామాన్య ప్రజలను కన్నీరు పెట్టిస్తుంది. టమాటా విషయంలో ఎలాగైతే సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారో..కందిపప్పు విషయంలో కూడా అలాగే చేయాలని ప్రభుత్వాలను సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

# నీచాతి నీచంగా..బటానిల్లాగా గ్రూప్ 1 పేపర్లను అమ్ముకున్నరు

- మొదటి పేజి తరువాయి

నిరుద్యోగ జీవితాలతో ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీచాతీ నీచంగా, బజారులో బటానిల్లాగా గ్రూప్ 1 పరీక్ష పేపర్లను బిఆర్ఎస్ అమ్ముకున్నదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగులకు కోచింగ్ కు అయిన ఖర్చులను బిఆర్ఎస్ ఇవ్వలేదన్నారు. ఐటీలో నిష్ణాతులమని చెప్పుకునే బిఆర్ఎస్ మంత్రి కేటీఆర్ అసమర్థత బయట పడిందన్నారు. సాఫ్ట్ వేర్ తప్పిదంతో 25 మంది 10వ తరగతి విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. యువత , విద్యార్థులు నిరుత్సాహ పడొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడబోతుందని చెప్పారు. బిఆర్ఎస్ చేసిన మోసం నుంచి నిరుద్యోగులను కాంగ్రెస్ కాపాడబోతుందని పొంగులేటి తెలిపారు. .

# పాయకరావుపేటలో బైబై గొల్ల బాబూరావు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):**ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జగన్ కు పాజిటివ్ వేవ్ ఉన్నా.. కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేల వ్యవహార శైలి పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. ఇందులో మరీ ముఖ్యంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం. ఎస్సీ రిజర్వుడైన ఈ స్థానంలో వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుపై స్థానికంగా ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉంది. ఐ ప్యాక్ సర్వేల్లోనూ ఇదే తేటతేల్లం చేయడంతో ఈ స్థానంలో అభ్యర్థిని మార్చే యోచనలో వైసీపీ హైకమాండ్ ఉంది. దీనికి సంబంధించి గట్టి అభ్యర్థి వేటలో జగన్ ఉన్నారు. పాయకరావుపేటలో బాబూరావుకు టికెట్ ఇస్తే.. ఓటమి తప్పదని ఐప్యాక్ తోపాటు.. ఇంటర్నల్ గా నిర్వహిం చిన నాలుగైదు సర్వేలు చెప్పడంతో

ఏం చేయాలనే దానిపై జగన్ మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తన కు కరెక్ట్ రిపోర్ట్ ఇవ్వకపోవడంపై జగన్ మోహన్ రెడ్డి ఇప్ప టికైఆ జిల్లా పార్టీ బాధ్యులపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్, బిజెపిలకు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు

సాగర్ ఎడమ కాలువ ఆయికట్టుకు త్వరలో ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని రైతులు ఆందోళన గురి కావద్దని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని ఏ దేవ చేశారు బిజెపి పార్టీ తగదులేని పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దింపుడు కల్లానికి వచ్చిందని విమర్శించారు . తొమ్మిదేళ్లుగా నియోజకవర్గంలో కనిపించని నాయకులు నిన్న మొన్న రైతులు గుర్తుకొచ్చి ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు నీరు మునగాల మోదీ మండలాలకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు ప్రాజెక్టుల పేరుతో ఉత్తంకుమార్ రెడ్డి లక్షల రూపాయలు కమిషన్లు తిన్నారని విమర్శించారు. ఆయన హయాంలో కట్టిన మాధవరం సింగవరం ప్రాజెక్టు శాంతినగర్ ప్రాజెక్టులు ఏమయ్యాయని ప్రశ్నించారు. పోలారం శాంతినగర్, గొండ్రాల్లో చెక్ డ్యాములు ఏర్పాటుచేసి చివరి భూములకు నీరు అందిస్తున్నామన్నారు రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ వచ్చే సూచనలు ఉన్నాయని రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఎద్దేవ చేశారు కాంగ్రెస్ నాయకుల బలహీనత వల్లే దేశం లో మోడీ పాలన దిక్కు అయింది అన్నారు పార్లమెంటులో 33 శాతం మహిళా బిల్లు ఆమోదంలో కాంగ్రెస్ ఎంపీలు ఉత్తంకుమార్ రెడ్డి రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ ఎంపీలు మహిళా బిల్లు ఆమోదంలో పాల్గొన్నారు బీసీ కులగణన కోసం అసెంబ్లీలో ఆమోదించి తీర్మానాన్ని ఏనాడో కేంద్రానికి పంపారన్నారు నల్గొండ జిల్లాను కాంగ్రెస్ నాయకులు సర్వనాశనం చేశారని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వేలకోట్ల రూపాయల బడ్జెట్ జిల్లాకు కేటాయించి మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లాలో అన్ని రంగాల్లో



అభివృద్ధి చేశామన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశానికి రోల్ మోడల్ గా ఉన్నారని కెసిఆర్ సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల పార్టీలు మేనిఫెస్టోలో పెట్టుకుంటున్నాయన్నారు కరోనా సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎటుపోయారని కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలతో ఉండి కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు రాబోయే ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి భారీ మెజార్టీతో అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అజయ్ కుమార్, చందు నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఇమ్రాన్ ఖాన్, రషీద్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యులకు అండగా... ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి






## పేదింటి ఆడబిడ్డలకు షాదీ ముబారక్ కొండంత భరోసా

## నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అభాగ్యులకు అండ గా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మోతె రైతు వేదిక నందు మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి, 51 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అందజేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ..... షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. షాదీ ముబారక్ పేదలకు వరం అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిష్మెగపర్చుకొవాలి అనిఆయన అన్నారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబా లకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు.

# బోధించే విధానం ఇదేనా?

ఉత్తరప్రదేశ్ లోని ఓ పాఠశాల టీచర్ ముస్లిం విద్యార్థిని తోటి విద్యార్థులతో (వేరే మతానికి చెందిన) చెంప దెబ్బ కొట్టించడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీ వ్యవహరించాలని పేర్కొంది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ తో కూడిన ధర్మాసనం దీనిపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సీరియస్ వ్యాఖ్యలు చేసింది. గత నెలలో విద్యార్థిని చెంప దెబ్బ కొట్టిన వీడియో వైరల్ కావడం తెలిసిందే. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల తమకు తీవ్ర అభ్యంతరాలున్నట్టు సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. “టీచర్ ఒక కమ్యూనిటీని లక్ష్యం చేసుకున్నారు. విద్యార్థులకు టీచర్ బోధించే విధానం ఇదేనా? నాణ్యమైన విద్య అంటే ఇదేనా? ఈ ఘటనకు రాష్ట్రం తప్పకుండా బాధ్యత వహించాలి. పాఠశాల సదరు విద్యార్థికి కౌన్సిలర్ ను నియమించిందా? ఈ ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించాలి. ఇది తీవ్రమైన అంశం ” అని బెంచ్ పేర్కొంది. విద్యా హక్కు చట్టంలోని నిబంధనను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోందని.. విద్యార్థులపై శారీరక, మానసిక వేధింపులను, కులం, మతం ప్రాతిపదికన వివక్షను విద్యా హక్కు చట్టం నిషేధిస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. ఏదో ఒక మతానికే చెందిన విద్యార్థిని శిక్షించడం అన్నది నాణ్యమైన విద్యా కాబోదని పేర్కొంది. నిపుణుడైన కౌన్సిలర్ ను నియమించి సదరు విద్యార్థికి కౌన్సిలింగ్ ఇప్పించాలని, దాంతో ట్రామా నుంచి అతడు కోలుకోగలడని యూపీ సర్కారును కోర్టు ఆదేశించింది. కేసు దర్యాప్తును సీనియర్ ఐపీఎస్ అధికారికి అప్పగించి, మూడు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

# బీజేపీకి అన్నాడీఎంకే రాంరాం

బీజేపీతో సంబంధాలు తెంచుకుంటున్నట్లు అన్నాడీఎంకే ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు తమిళనాడులో ఇది కీలక పరిణామం. చెన్నైలో అన్నాడీఎంకే పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునుస్వామి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమితో బంధాన్ని తెంచుకున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన అనంతరం అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

# తదుపరి మహమ్మారి 5 కోట్ల మందిని బలి తీసుకుంటుంది

2020లో వచ్చిన కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని బలితీసుకుంది. అయితే, తదుపరి మరింత విధ్వంసకరమైన మహమ్మారి రాకకు కరోనా కేవలం నాందీయేనని ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ నిపుణులు కొందరు అంటున్నారు. బ్రిటన్ టీకాల టాస్క్ ఫోర్స్ కు అధ్యక్షురాలిగా పనిచేసిన డేమ్ కేట్ బింగమ్ దీనిపై తీవ్ర హెచ్చరిక చేశారు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారి కనీసం 5 కోట్ల మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని పేర్కొన్నారు. కరోనా ఈ స్థాయిలో ప్రాణాలు పోవడానికి కారణం కాకపోవడం అదృష్టకరమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారిక గణాంకాల ప్రకారం కరోనాతో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ, అనధికారికంగా దీనికి మరో రెండు రెట్లు ఎక్కువే ప్రాణ నష్టం జరిగి ఉంటుందని (సుమారు 2 కోట్ల వరకు) కొందరి అభిప్రాయం. ప్రపంచ ఆరోగ్య సంస్థ అయితే తదుపరి మహమ్మారి ‘డిసీజ్ ఎక్స్’ ఇప్పటికే వచ్చే క్రమంలోనే ఉందని పేర్కొంది. కరోనా కంటే ఏడు రెట్లు అధికంగా డిసీజ్ ఎక్స్ తో ప్రాణాలు కోల్పోతారని కేట్ బింగమ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత వైరస్ నుంచే తదుపరి ప్రాణాంతక మహమ్మారి ఉద్భవించొచ్చన్నారు. 1918-19లో వచ్చిన ఫ్లూ వల్ల 5 కోట్ల మంది మరణించగా, తదుపరి మహమ్మారి కూడా ఇదే తీవ్రతతో ఉంటుందని కేట్ బింగమ్ పేర్కొన్నారు. డిసీజ్ ఎక్స్ మీజిల్స్, ఎబోలా తదితర వైరస్ స్థాయిలో వ్యాప్తిని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మన చుట్టూ ఉన్న వైరస్ లతోనే ఈ స్థాయి ప్రాణ నష్టం సంభవించొచ్చన్నారు. అన్ని వైరస్ లు మానవాళికి ముప్పు కలిగించకపోయినా, కొన్ని ప్రాణాంతకంగా మారతాయన్నారు. సైంటిస్టులు సుమారు 25 వైరస్ కుటుంబాలను పరిశీలిస్తున్నారని.. ప్రతి కుటుంబంలో వేలాది విడి వైరస్ లు ఉన్నట్టు ఆమె చెప్పారు. కొన్ని వైరస్ లు ప్రమాదకరంగా మ్యుటేషన్ చెందొచ్చన్నారు.

### కాంగ్రెస్ 70 నుంచి 74 స్థానాల్లో గెలుస్తుంది...

# గ్యారంటీ కార్డులు జాగ్రత్త!

- మొదటి పేజి తరువాయి

గ్యారంటీ కార్డులను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. తాము ఆషామాషీగా గ్యారెంటీలు ఇవ్వడం లేదని చెప్పారు. లోతుగా పరిశీలించాకే గ్యారంటీ హామీలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో సంపద ఉంది కాబట్టి గ్యారంటీగా హామీలను అమలు చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు.

# బీఆరెస్‌కు బిగ్ షాక్.. కాంగ్రెస్‌లోకి కుంభం

- మొదటి పేజి తరువాయి

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో విభేదాల వల్ల అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ను వీడారు. 2023 జూలై 24న ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అనిల్ కుమార్‌తో పాటు ఆయన ముఖ్య అనుచరులు కూడా గులాబీ కండువా కప్పుకున్నారు. ఆగస్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో భువనగిరి నియోజకవర్గం అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికే మరోమారు అవకాశం ఇచ్చారు కేసీఆర్. దీంతో కుంభం అనిల్ తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ క్రమంలోనే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరిగింది. దీనికి తోడు కాంగ్రెస్ ముఖ్య నేతలు ఆయనతో సంప్రదింపులు జరిపారు. అయితే ఆ ప్రచారాన్ని ఖండించినా... తాజాగా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తిరస్కరించిన తమిళిసై

తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై సంచలన నిర్ణయం తీసుకున్నారు గవర్నర్ తమిళిసై. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపిక చేసిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ అభ్యర్థిత్వాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు గవర్నర్. ఈ ఇద్దరు అభ్యర్థులు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఎంపిక చేయటానికి అర్హతలు అడ్డొస్తున్నాయంటూ.. ఎంపిక ప్రక్రియను పక్కన పెట్టారు గవర్నర్ తమిళి సై. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ ఎంపిక చేయడానికి సరైన సమచారం లేదన్నారు గవర్నర్. ఆర్టికల్ 171(5) ప్రకారం దాసోజు శ్రవణ్, కుర్రా సత్యానారాయణ ఎంపిక జరగలేదని.. వీళ్లిద్దరూ ఎక్కడా సామాజిక సేవా కార్యక్రమాలు.. సేవా విభాగాల్లో పాల్గొన్నట్లు కనిపించలేదంటూ గవర్నర్ కేసీఆర్ ప్రభుత్వానికి ప్రత్యేక లేఖ ద్వారా తెలియజేశారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయొద్దని రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) చెప్తోందని గవర్నర్ పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో తెలంగాణ ప్రభుత్వం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను గవర్నర్ తమిళిసై సెప్టెంబర్ 19వ తేదీనే తిరస్కరించారు. కానీ ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# ఉన్మాది ని పదవి నుండి తొలగించాలి

- కొమ్ము యాదయ్య జాంభవ
- మండల టిడిపి అధికార ప్రతినిధి



**శుభ తెలంగాణ :** చింతపల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఠాసంస్కృతి నుండి వచ్చిన కుటుంబం వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయ ప్రతిపక్ష నాయకుడు అని చూడకుండా శత్రువుగా భావిస్తూ శత్రువు అంతమే తన పంతం అని అతనిని మట్టు బెట్టడమే ధ్యేయంగ న్యాయ నిబంధనలుపాటించకుండా చంద్రబాబు నాయుడు పై క్రోధము తో అర్ధరాత్రి నిరంకుశ నిర్బంధం ద్వారా హేయమైన చర్య చేపట్టారు అని తెలుగుదేశం అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ గారు శ్రీ కొమ్ము యాదయ్య జాంభవ పేర్కొన్నారు కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత ప్రగతి పథంలో ముందుకు తీసుకు పోయి అభివృద్ధిసాధికారత పరచాలనే సంకల్పంతో సిమెన్స్ కంపని చంద్రబాబు నాయుడు నైపుణ్యం దక్షిత మీద నమ్మకం తో కంపని మూడు వేల మూడు వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టుటకు ముందుకు వచ్చినదిప్రభుత్వం వాటాగా కేవలం మూడు వందల డెబ్బది ఒక్క కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టాలిఏదేని ఒక నిర్ణీత పెట్టుబడి మంత్రి వర్గం తీర్మానం తరువాత సంబంధింత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఆ యొక్క కార్పోరేషన్ కార్యనిర్వహణాధికారి కార్యాలయం కు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంటుందిఆ యొక్క కార్పోరేషన్ కార్యనిర్వహణాధికారి కార్యక్రమం నిర్వహణా బాధ్యతలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తారు వాటికి సంబంధించిన నిధులు ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కి అంచనా వ్యయం సమర్పణ జరుగుతుందిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు అంచనా ఏ విధంగా ఖర్చు విడుదల తదితర అంశాలపై ఉత్తర్వులు విడుదల చేస్తారు ఆ విధంగా కార్యనిర్వహణాధికారి ఖర్చు వివరాలు రాసుకుంటారు సంబంధించిన శాఖా అమలు పర్యవేక్షణ చేస్తుందిడబ్బులు విషయం సంబంది సంబంధిత శాఖ అధికారులు మాత్రమే చెక్కుల మీద సంతకాలు చేస్తారుముఖ్యమంత్రి చెక్కుల మీద సంతకాలు చేయరుఆంధ్రప్రదేశ్ లోశ్రీ నారా చంద్రబాబు నాయుడు పాలనలోరెండు లక్షలు పదమూడు వేల మంది విద్యార్థులు నైపుణ్యం శిక్షణ పొందారుశిక్షణ కాలంలో ఆ యొక్క శిక్షణ సంస్థలు డబ్బులు రాలేదు అని ఎక్కడా చెప్పలేదుశిక్షణ పొందిన విద్యార్థుల్లో లక్షా మంది విద్యార్థులు నైపుణ్యం ద్వారా ఉద్యోగం పొందినాము అని చెప్పుతున్నార

# బాలానగర్ లో విఘ్నేశ్వర మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో బాలానగర్ లోని శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ అందులో భాగంగానే సోమవారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జక్కా వెంకటరెడ్డి అలివేల హాజరై నారు అన్నదాతలుగా , గ్రామ యువకులు కోమటిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, వరకంతం శివ శాంత్ రెడ్డి, కొలను రాకేష్ రెడ్డి, వరకంతం శేఖర్ రెడ్డి, జక్కరంజిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ యువత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాసాని గణేష్, కంబాలపల్లి పరమేష్, కంబాలపల్లి మహిపాల్, పర్వతం కిట్టు, వెంపటి నరేష్ , అశోక్ ,పర్వతం శివ, కాసాని చింటూ, కందడి పద్మా రెడ్డి, కందడి మహిపాల్ రెడ్డి, ఆలేటి సందీప్, వాకిటి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ు

# పాయకరావుపేటలో బైబై గొల్ల బాబూరావు

**శుభ తెలంగాణ :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జగన్ కు పాజిటివ్ వేవ్ ఉన్నా.. కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేల వ్యవహార శైలి పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. ఇందులో మరీ ముఖ్యంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం. ఎస్సీ రిజర్వుడైన ఈ స్థానంలో వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుపై స్థానికంగా ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉంది. ఐ ప్యాక్ సర్వేల్లోనూ ఇదే తేటతెల్లం చేయడంతో ఈ స్థానంలో అభ్యర్థిని మార్చే యోచనలో వైసీపీ హైకమాండ్ ఉంది. దీనికి సంబంధించి గట్టి అభ్యర్థి వేటలో జగన్ ఉన్నారు. పాయకరావుపేటలో బాబూరావుకు టికెట్ ఇస్తే.. ఓటమి తప్పదని ఐప్యాక్ తోపాటు.. ఇంటర్నల్ గా నిర్వహించిన నాలుగైదు సర్వేలు చెప్పడంతో ఏం చేయాలనే దానిపై జగన్ మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తనకు కరెక్ట్ రిపోర్ట్ ఇవ్వకపోవడంపై జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికై ఆ జిల్లా పార్టీ బాధ్యులపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

# సైబరాబాద్ లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం



- మజ్జన సరళిని పరిశీలించిన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్.,

**శుభ తెలంగాణ :** రాజేంద్రనగర్ జోన్ లోనిట పలు చెరువులను సందర్శించిన సీపీలి
సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., అన్నారు.
సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., ఈరోజు రాజేంద్రనగర్ జోన్ లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పత్తికుంట చెరువు/ బేబీ పాండ్ ను రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఓటి డిసీపీ రషీద్, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్., తదితరులతో కలిసి సందర్శించారు.
ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ...
సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పరంగా వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఈ నెల 18వ తేదీన మొదలైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ ఏడాది కమీషనరేట్ పరిధిలో 12000 పైగా వినాయకులను ప్రతిష్టించారన్నారు. పత్తి కుంట చెరువు వద్ద 2 భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకూ పత్తి కుంట చెరువులో 1700 కు పైచిలుకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారన్నారు. అవసరం మేరకు చివరి రోజు వరకూ ఇంకొక క్రేన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.
వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేందుకు కమీషనరేట్ పరిధిలో 24 %ఠ% 7 పని చేస్తూ భద్రతాపరంగా పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో పోలీస్ శాఖతో పాటు అన్ని శాఖల అధికారులతో కలిసి పనిచేస్తున్నామన్నారు. గణేశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించామన్నారు. గణేష్ నిమజ్జనం మొదలుకొని అంతా ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిమజ్జన విషయానికి వస్తే నిమజ్జనం జరిగే చెరువుల వద్ద ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.నిమజ్జనం సందర్భంగా జి హెచ్ ఎం సి అధికారులు ముందుగానే చెరువులు, బేబీ పాండ్స్ ను సూచించి అక్కడ అవసరమున్న మేర వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లను ఏర్పాటు చేశారన్నారు. చెరువు కట్టల వద్ద విద్యుత్ లైట్లను, బ్యారికేడ్లను నిర్మించి భక్తుల సౌకర్యార్థం మంచి నీటి సౌకర్యం, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారన్నారు.ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమత్తు పనులు, శానిటైజేషన్ పనుల చేపట్టామన్నారు. వినాయక నిమజ్జన విధుల్లో ఉండే ఉద్యోగులు, అధికారులు, వలంటీర్లకు ఇబ్బందులు కలుగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.
నిమజ్జనం రోజు ఆయా రూట్లలో జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్బీ శాఖల మరియు ఇతర శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామన్నారు.నిమజ్జనం దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ పై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీలపై దృష్టి సారించాము. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు.
సీపీ తో పాటు రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఓటి డిసీపీ రషీద్, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్., మాదాపూర్ ఎస్ఓటి ఏడీసీపీ నారాయణ, ఏడీసీపీ క్రైమ్స్ నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాసరెడ్డి, ఎస్బీ ఏడీసీపీ రవి కుమార్, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ, రాజేంద్రనగర్ ఇన్ స్పెక్టర్ నాగేంద్రబాబు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బోస్ కిరణ్, సిసిఎస్ ఇన్ స్పెక్టర్ రాజేంద్రనగర్ నరసింహ, భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు ఇతర శాఖల అధికారులు తదితర పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ టైప్ బెల్ట్ వితరణ



**టేకులపల్లి శుభ తెలంగాణ :** టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు సులానగర్ గ్రామవాసి బోడ రమేష్ నాయక్ టేకుల పల్లి గ్రామానికి చెందిన పెయింటర్ లక్ష్మణ్ 30 మంది విద్యార్థులకు డై బెల్ట్ లక్ష్మణ్ మూడు బ్యాగులు టేకులపల్లి విద్యాశాఖ ఏ ఈ టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా టైప్ బెల్ట్ బ్యాగులు పలకలు విద్యార్థులకు అందజేశారు విద్యార్థులకు వితరణ చేసినందుకు ప్రధానోపాధ్యాయులు బానోత్ లక్ష్మ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు రవీందర్ బాబు అన్నపూర్ణ పద్మ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ పుష్పలత జంగయ్య యాదవ్ అధ్యక్షతన పాలక వర్గ సమావేశం



**(రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** మాడ్గుల్ మండలం ఇర్విన్ గ్రామ పంచాయతీ లో సోమవారం పాలకవర్గ సమావేశం జరిగింది పలు సమస్యలను సభ్యులు సర్పంచ్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వీధి దీపాల సమస్యలు మంచినీరు మరియు పలు రకాల సమస్యలకు సర్పంచ్ గారు స్పందిచడం జరిగింది రజక కాలనీ లో పాత బోరులో మోటార్ వేయిస్తా అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ రాంమోహన్ రెడ్డి ఉప సర్పంచ్ బావాజీ సుజాత శ్రీనివాస్ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం కొప్పుల శివరాజు ఈసం తుప్పలయ్య నల్లవెల్లి చందన పాల్గొన్నారు

# అర్హులైన పేదవారికి మాత్రమే దళిత బందును అందజేయాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలిపాక రమేష్

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో దళిత బంధు లబ్దిదారుల ఎంపికలో అక్రమాలు,జరుగుతున్నాయి,ఎమ్మెల్యేకు సన్నిహితులు, గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే అనుచరులకి గ్రామ సర్పంచ్ వీళ్లకి అనుకూలంగా ఉన్నటువంటి వ్యక్తులకు దళిత బంధు మంజూరు చేయటం మానుకోవాలి,గ్రామంలో గ్రామ సభ సమావేశం నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలో నిజంగా ఎవరైతే నీరుపేదలు ఉన్నారో, అర్హులందరిని గుర్తించి ఎంపిక చెయ్యాలి,లేదా దళిత బంధు అనేది పూర్తిగా రద్దు చెయ్యాలి,ఈ ప్రక్రియలో దళితులకి అన్యాయం జరిగితే మొగిలిపాకలో ఉన్నటువంటి దళితులు అందరం కలిసి భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేయడం, జరుగుతుందిదళిత బంధు పథకంలో దళితులకి అన్యాయం జరిగితే ఊరుకునేదే లేదు,దళిత బంధు అనేది పది లక్షల స్కీం ప్రజల సమక్షంలో ఎంపిక అయినటువంటి లబ్దిదారునికి పది లక్షల చొప్పున ప్రతి లబ్దిదారునికి అందజెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నారు.



# మహిళా సంఘాల గ్రేడింగ్ విధానం పై అవగాహన సదస్సు



**శుభ తెలంగాణ :**
మద్దిరాల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీఎం మాతంగి మైసయ్య మహిళా సంఘాలకు అవగాహన సదస్సు మీటింగు అకౌంటింగ్ హాజరు శ్రీనిధి రిపేమెంటు సంఘాలపై విఓఏలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రతి సంఘానికి ప్రతి వివో ఏ ప్రతి వివో గ్రేడింగ్ లో రావాలని చూసుకోవాలని ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో సీసీ ఇరుగు రమేష్ అకౌంటింగ్ దూడపాక సమ్మక్క వివో ఏలు మొత్తానికి మొత్తం హాజరైనారు

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి -రమేష్ యాదవ్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని రాజకీయాల్లో మానవతా దృక్పథంతో ఉండలి అని చెప్పిన మహనీయులు దిన్ దయాళ్ జీ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ జీ జయంతి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని 33 వ బూతులో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ ప్రధాన కార్యదర్శి మోగిలమోని మల్లేశ్,గడ్డి సైదులు,నగేశ్,రవి,మహేందర్ ,ఆంజనేయులు,యదాగిరి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ 107వ జయంతి.



**డోర్నకల్ శుభ తెలంగాణ :** భారతీయ జనతా పార్టీ 2వ జాతీయ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 107 వ జన్మదినోత్సవం బిజెపి మండల నగేష్ ఆధ్వర్యంలో డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మండల అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆకాంక్షించిన గొప్ప నాయకులని ఏకాత్మతా మానవతావాద దర్శనం సిద్ధాంతం ప్రతిపాదించిన నాయకులని వారి సిద్ధాంతం ఆధారంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ప్రవేశపెట్టారని ఆరోజు పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేయడం వల్ల పార్టీ రెండు సీట్ల నుంచి 303 వరకుకు ఎంపీ స్థానాలు గెలిపించి 16 రాష్ట్రాల్లో సొంతంగా అధికారంలో ఉన్న అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ టౌన్ అధ్యక్షులు దేవా నాయక్,మైనార్టీ అధ్యక్షులు ఎస్కే రెహమాన్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గణేష్ నాయక్, జోషి తదితరులు హాజరయ్యారు.

# గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపీడీవో

**యాచారం, శుభ తెలంగాణ :** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పనులతో గ్రామాలు స్వచ్ఛత, పరిశుభ్రత దిశగా కళకళలాడేలా తీర్చిదిద్దాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని అభివృద్ధి పనుల్లో భాగంగా సోమవారం ఎంపీడీవో తక్కలపల్లి గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించి,మేరీ మిట్టి – మేరీ దేశ్ లో భాగంగా మట్టి సేకరించటం జరిగింది.అలాగే పల్లె ప్రగతి పనులైన నర్సరీ, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, గ్రామంలోని పారిశుద్ధ్యం, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. మొక్కలు పచ్చదనం సంతరించుకునేలా నాటిన ప్రతి మొక్కను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి రికార్డులను క్రమంగా ఎప్పటికప్పుడు పొందుపరచాలని సూచించారు.' స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో చెత్తను తొలగించడం, వారసత్వ వ్యర్థాలను క్లియర్ చేయడం, మరమ్మత్తు చేయడం, పెయింటింగ్ చేయడం, శుభ్రపరచడం, చెత్త డబ్బాలు, పబ్లిక్ టాయిలెట్లు,



చెత్త పాయింట్లు, వ్యర్థ రవాణా వాహనాలు , మెటీరియల్ రికవరీ సౌకర్యాలు, సంతృప్త వంటి అన్ని పారిశుధ్య ఆస్తులను బ్రాండింగ్ చేయడం వంటి కార్యకలాపాలు ఉంటాయి. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు.

# పండిట్ దిందయాల్ ఉపాధ్యాయ జయంతి

**టేకులపల్లి శుభ తెలంగాణ :** పండిత్ దండయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హథిరామ్ నాయక్ గారు 171 బూత్ టేకులపల్లి మండలం లో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు బాధవత్ సురేష్ నాయక్ గాంధీ నాయక్ సందీప్ నాయక్ యువకులు పాలుగోన్నారు



## వీరభద్ర స్వామిని దర్శించుకున్న జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు



**రాయికోడ్ శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామిని సోమవారం సంగారెడ్డి జిల్లా వీరశైవలిగాయత్ జిల్లా అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది,అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర పాటిల్ గారు మధు శేఖర్ గారికి శాలువాతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, రాయికోడ్ వీర శైవ లింగాయత్ అధ్యక్షులు బిరద్దర్ సంగమేశ్వర్ పాటిల్, బి హనుమంతరావు, సంగమేష్ పాల్గొన్నారు.

# జిల్లా సంక్షేమ అధికారిణి ఆకస్మిక తనిఖీ



**శుభ తెలంగాణ :** టేకులపల్లి లోని అంగన్వాడి సెంటర్ లను జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. లబ్ధిదారులకి పౌష్టికాహారం అందజేస్తున్నారా లేదా అని అక్కడున్న రికార్డులను తనిఖీ చేశారు .మరియు లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని అందించారు. సూపర్వైజర్లకు పలు సూచనలు చేశారు. తప్పనిసరిగా అందరు లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని , అన్ని అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందజేయాలని సూపర్వైజర్స్ ను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత సూపర్వైజర్స్ , ఇల్లందు సి డి పి ఓ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ్ నగర్ లో జరిగిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసిన మియాపూర్ ఎస్సై దశరద్

**శుభ తెలంగాణ :** గణేష్ ఉత్సవాలలో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో ప్రేమ్ నగర్ బి బ్లాక్ జరిగిన కార్యక్రమంలో మియాపూర్ ఎస్సై దశరథ్ మరియు ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్ల స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ రమేష్ రూప రెడ్డి అప్పలనాయుడు వెంకటేష్ శ్రీరామ్ సంపత్ శ్రీనివాస్ రెడ్డి అనిల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గడపగడప కు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి



**టేకులపల్లి శుభ తెలంగాణ :** ఇల్లందు నియోజక వర్గం లోని టేకులపల్లి మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం చేస్తు, కరపత్రాలు పంచుతున్న బహుజన సమాజ్ పార్టీ (బి ఎస్ పి) నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పీ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్, జిల్లా కార్యదర్శులు లేతాకుల కాంతారావు చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రామస్వామి దొర, మండల నాయకులు అజ్మీర వెంకన్న, మానుకోట ఆనందరావు, రామ్ కుమార్, లోకేష్ , రాంప్రసాద్ మరియు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన**

**డోర్నకల్ శుభ తెలంగాణ :** ములక్కలపల్లి గ్రామంలో ఎస్టి కాలనీలో గణేష్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ముందుగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాలు భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 500 మంది వరకు భక్తులు పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని భోజనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వర ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రజలందరిపై గణేష్ స్వామి వారి ఆశీర్వాదాలతో ఉండి సిరి సంపదలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేశ్వరరావు ఉపేందర్ వీరభద్రం అఖిల్



కుమార్ శ్యామ్ వీరేష్ బన్నీ రాగు లింగయ్య రాముడు మాన్సింగ్ సాయికుమార్ చరణ్ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ లో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్జల యోగానంద్.



**శుభ తెలంగాణ :** వినాయక చవితి ఉత్సవ వేడుకలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ లో పలు భక్త సంఘాల ఆహ్వానం మేరకు వినాయక మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి బీజేపీ కంటెస్టెడ్ ఎంఎల్ఏ గజ్జల యోగానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వినాయక చవితి ఉత్సవ వేడుకలలో భాగంగా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో యోగానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 75,000 వేలకు పైగా గణేశుడి విగ్రహాలను ప్రజలకు పంపిణి చేయడం చాలా ఆనందంగా ఉందని, తలచిన పనుల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా... దిగ్విజయంగా పనులు పూర్తి కావాలంటే ఆ గణనాయకుడిని పూజిస్తే చాలు అని యోగానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్, రమేశ్ సోమిశెట్టి, నరేందర్ నీలం, సురేందర్, దయాకర్, సురేష్, యాదగిరి, రవి, నవీన్, అర్. అనిల్, సందీప్, నిఖిల్ యాదవ్, ధరణి, శివ రాఘవేంద్ర, అమరనాథ్ యాదవ్, మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలానగర్ లో విఘ్నేశ్వర మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో బాలానగర్ లోని శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ అందులో భాగంగానే సోమవారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా కోమటిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, వరకంతం శివ శాంత్ రెడ్డి, కొలను రాకేష్ రెడ్డి, వరకంతం శేఖర్ రెడ్డి, జక్కరంజిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో బాలానగర్



యువత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కాసాని గణేష్, కంబాలపల్లి పరమేష్, కంబాలపల్లి మహిపాల్, పర్వతం కిట్టు, పర్వతం శివ, కాసాని చింటూ, కందడి పద్మా రెడ్డి, కందడి మహిపాల్ రెడ్డి, ఆలేటి సందీప్, వాకిటి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో వినాయక నిమజ్జనం

- ఆటపాటలతో సాగిన గణనాథుని నిమజ్జనం
- గత పది సంవత్సరాలుగా ఆ నవాయితిగా వస్తున్న సాంప్రదాయం





**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాలను ముగింపు సందర్భంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమం వినూత్న రీతిలో నిర్వహించారు. గణనాథుని వినూత్న రీతిలో అనగా జెసిబి యొక్క ముందు భాగంలో ఉండే డోజర్ లో విగ్నేశ్వరుని ప్రతిష్టించి నిమజ్జనం కార్యక్రమం సాగించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మహిళలు సంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి కోలాటం ఆటలు, బతుకమ్మ పాటలు,డీజే చప్పుళ్ల మధ్య నృత్యాలు ఆనందోత్సాహాల మధ్య రంగురంగుల కలర్లు చల్లుకుంటూ డాన్సులు సాగించారు. యువకులు కేరింతలతో డీజే తీన్మార్ స్టెప్పులతో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ఆ గణనాధుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవళ్ళ పరశురాములు,హేమంత్, దేవల్ల వెంకన్న శ్రీకాంత్ ఉపేందర్ మురళి ఎలేందర్ అనిల్, ఆవనగంటి అనిల్ ,భూదేవి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద అన్నదానం...

- గణనాథునికి ఘనమైన పూజలు..



**శుభ తెలంగాణ :** గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బచ్చన్నపేట మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిర్వహాకులు అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.సోమవారం రోజున ఇటికాలపల్లి గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో గణనాథునికి ఘనమైన పూజలు నిర్వహించారు.ఆనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

# తుర్కయంజాల్ లో నూతన రైమాండ్ లెలిన్ క్లబ్ షో రూమ్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** తుర్కయాంజాల్ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన రైమాండ్ లెలిన్ క్లబ్ బాలాజీ ఫ్యాబ్ మార్ట్ ని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కస్టమర్లకు మెరుగైన ,సరసమైన ధరలకు అందించడంతో పాటు వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మున్సిపలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, ఆకుల ఆనంద్, మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు, కొంతం వెంకట్ రెడ్డి, మేతరి దర్శన్, కౌన్సిలర్ ఆకుల మమత,యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ , నాయకులు కుంట గోపాల్ రెడ్డి, రెవల్లే యాదగిరి,శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**శుభ తెలంగాణ :** గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిచే ఉచితంగా హెల్త్ కార్యక్రమాన్ని సర్పంచ్ జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్తా రమేష్ హాజరై డాక్టర్స్ కు తగు సలహాలు సూచనలు ఇచ్చి మంచి వైద్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన రవికుమార్ యాదవ్



శుభ తెలంగాణ :జన సంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కొండాపూర్ డివిజన్ మార్తాండ నగర్ లో చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ గణేష్ టెంపుల్ ఆవరణలో ఆయన పేరుకు గుర్తుగా చెట్ల మొక్కలను నాటారు..

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



శుభ తెలంగాణ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ . శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1.25 కోట్లతో నూతనంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు. ,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :అంతోద్యయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా పండిట్ దీన్దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ తరాలకు ఆయన ఓ దిక్సూచి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్,బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,సంతోష్ గుప్త,సురేష్,బొడ్డు బాష,ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు పత్తి రాజు,కార్యదర్శి గొరిగే హరికృష్ణ,శ్రీనాథ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మూసినదిపై నూతన బ్రిడ్జి శంకుస్థాపన..

హాజరైన మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



ఎల్బీనగర్, శుభ తెలంగాణ :ఫతుళ్ళగూడ నుంచి పీర్జాదిగూడ వరకు మూసినదిపై చేపట్టే నూతన బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, పలు విభాగాల కమిటీ చైర్మన్లు, ధర్మకర్తలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ అవినీతిపై విచారణ జరపాలి

- తునికాకు కూలీల బోనస్ డబ్బులను కాజేసిన ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి
- గౌని ఐలయ్య




శుభ తెలంగాణ : మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. తునికాకు సేకరించిన కూలీలకు రావలసిన. 2016 నుండి .2022 వరకు బోనస్ ను ఇటీవల ప్రభుత్వం విడుదల చేయగా ఆ బోనస్ డబ్బులను ఫారెస్ట్ అధికారులు, కల్లేదారులు కలిసి రాజేశారని, బోనస్ పంపిణీలో అవినీతికి పాల్పడ్డ అధికారులపైన, దళారీలపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం బయ్యారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు తునికాకు బోనస్ అవినీతిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ ఆపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తునికాకు సేకరణ కూలీల వివరాలను రికార్డు చేసి ఫారెస్ట్ శాఖ భద్రపరిచే బాధ్యతను గాలికొదిలి వివరాలు తమ దగ్గర లేవనే పేరుతో కల్లేదారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై ఆకు కోసిన వారికి రావాల్సిన బోనస్ డబ్బులను దారి మళ్లించి తమ అనుచరుల ఖాతాలో వేసుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. తునికాకు కూలీల వివరాల రికార్డు ఫారెస్టు శాఖవద్ద ఎలా మాయమౌతుందో వారే జవాబు చెప్పాలన్నారు. కుటుంబాలకు కుటుంబాలే వేసవిలో తునికాకు కోస్తారని అలాంటి వారికి చెందాల్సిన బోనస్ డబ్బులను వారికి కాకుండా కాజేయడం దుర్మార్గమని అన్నారు. బాలాజీ పేటలో ప్రజలకు రావాల్సిన బోనస్ డబ్బులను ముగ్గురు కళ్ళేదారులు, ఫారెస్ట్ అధికారులు కుమ్మక్కై తమ అనుచరుల పేరుతో నాలుగు లక్షల రూపాయలు కాజేసారని ఆయన ఆరోపించారు. కూలీలు కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, వాస్తవంగా ఆకు సేకరించిన కూలీలకు చెందాల్సిన బోనస్ డబ్బులను వెంటనే వారికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జంగాలపల్లి, భూపతి పేట, గంగారం, మట్టేవాడ తదితర చోట్ల ప్రత్యక్షంగా ఫారెస్టు అధికారులే బోనస్ డబ్బులను తమ అనుచరుల పేరుతో కాజేసారని, వారిపై ఇంతవరకు చర్య తీసుకోకపోవడంలో మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించాలని, తునికాకు సేకరించిన కూలీలకు న్యాయంగా రావాల్సిన బోనస్ డబ్బులను వెంటనే ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫారెస్ట్, ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే ఈ అవినీతిపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం రిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బయ్యారం మండల తహసిల్దార్ భగవాన్ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మ, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పూనం చిన్న లింగన్న, రామగిరి బిక్షం, పాయం సమ్మన్న, నూతక్కి భూషణ్ రావు, తునికాకు కూలీలు చెక్కల నాగమ్మ, ఎర్రమళ్ళ వెంకన్న, నిమ్మరబోయిన వెంకటమ్మ, గుగులోత్ శంకర్, అల్లి ఎర్రమ్మ, అల్లి కనకమ్మ, దాసరి పద్మ, పగిడి పాల వినోద తదితరులు పాల్గొన్నారు..

# అవకతవకలపై పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు.



గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :తునికాకు బోనస్ డబ్బుల పంపిణీ లో అవినీతి అవకతవకలకు పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై శాఖ పరమైన చర్యలను వెంటనే తీసుకోవాలి. సోమవారం సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ,గూడూరు,గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 2016 నుండి 2022 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తునికాకు బోనస్ డబ్బుల పంపిణీలో అవినీతి అవకతవకలకు పాల్పడ్డ ఫారెస్ట్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని బోనస్ డబ్బులు తునికాకులు సేకరించిన ప్రతి తునికాకు కూలీలకు చెందే విధంగా చర్యలు చేపట్టి వారికి న్యాయం జరగాలని కోరుతూ గూడూరు మండల కేంద్రంలో ఎఫ్ డి వో కూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టెం.అచ్చన్న జోగ రణధీర్ గజ్జి లింగన్నలు మాట్లాడుతూ ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన కొత్తగూడ గూడూరు గంగారం మండల ప్రాంతాలలోని ప్రజలు వేసవికాలంలో వ్యవసాయ పంటగా భావించే తునికాకును ప్రతి సంవత్సరము తునికాకు సేకరిస్తూ కొంత ఆర్థిక భారాన్ని తగ్గించుకుంటూ జీవించే పరిస్థితి ఈ ప్రాంత ప్రజలదీ అని అన్నారు. అదే క్రమంలో 2016,2022 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తునికాకు బోనస్ డబ్బులను ప్రజలకు పంపిణీ చేసే క్రమంలో ఫారెస్ట్ అధికారులు, కళ్ళేదారులు కుమ్మక్కై తునికాకు సేకరించని వారికి లక్షలలో వారి అకౌంట్లో వేయడం ఉద్యోగుల ఖాతాలో కూడా తునికాకు బోనస్ డబ్బులను వేయడం జరిగింది. గంగారం మండలం జంగాలపల్లి లో గంగారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న పుల్ సింగ్ ఖాతాలో మూడు లక్షల రూపాయలు జమ చేసుకోవడంలో అవినీతికి పాల్పడ్డారు. ఇట్టి విషయాలు పార్టీ దృష్టికి వచ్చిన క్రమంలోనే ఆ డబ్బులను రికవరీ చేపించడం కూడా జరిగిందని వారు అన్నారు. పై విషయాలన్నింటిపై దశలవారీగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలోనే తునికాకు బోనస్ డబ్బులు ఆకు సేకరించిన ప్రతి తునికాకు కూలికి చెందాలని బోనస్ డబ్బుల పంపిణీలో ఫారెస్ట్ అధికారులు చేసిన అవినీతి అవకతవకలను గుర్తిస్తూ వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గూడూరులో సబ్ డి ఎఫ్ ఓ ని కలిస్తే మీరే గ్రామాలలో సమగ్రమైన విచారణ చేపట్టి మా దృష్టికి తీసుకొస్తే వాళ్లపై మేమే చర్యలు తీసుకుంటామని బాధ్యతరహిత్యంగా మాట్లాడడం సరైనది కాదని వారు అన్నారు. ఇప్పటికైనా చింతాకు బోనస్ డబ్బుల కంపెనీలో జరిగిన అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఫారెస్ట్ అధికారులని గుర్తించి వారిపై శాఖా పరమైన చర్యలను వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బుర్కా వెంకటయ్య, గుజ్జు దేవేందర్, జీవన్, శ్రీశైలం, బూర్కా బుచ్చి, రాములు,పసునూరి రాజమల్లు,రామ్, బొమ్మగాని వెంకన్న,కొట్టెం.వజ్జయ్య ఐలబోయిన నరేష్ లు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ కమిటీని రద్దు చేయాలి

- గ్రూప్-1అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- బిఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం

ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :టీఎస్పీఎస్సీ కమిటీని రద్దు చేయాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ కేసు ని సిబిఐ కి వెంటనే అప్పజెప్పాలని సిట్ సిట్ ఇన్వెస్టిగేషన్లో చైర్మన్, సభ్యులను ఎస్ఓ వెంకటలక్ష్మిని నిందితులుగా చేర్చాలని, అసమర్థత చైర్మన్ జనార్దన్ రెడ్డి చైర్మన్ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ ప్రస్తుతం ఉన్న బోర్డును వెంటనే రద్దుచేసి కొత్త కమిటీని నియమించి మరల గ్రూప్ -1 %డ% 2 పరీక్షను నిర్వహించాలని నిరుద్యోగులు మేల్కోవాలి కేసీఆర్ ను గద్దె దించాలని.గ్రూప్-1 అభ్యర్థులకు వెంటనే లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలి.గ్రూప్ -1 కుంభకోణంలో కేసీఆర్,కేటీఆర్ పాత్రను వెతికి తీసి విచారణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల జయసింహ, జిల్లాఇన్చార్జులు గ్యార జగన్, గన్నోజు మహేష్ చారి,నాగరాజు జిల్లా కోశాధికారి మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆనంతరములు, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు గ్యార మల్లేష్,జిల్లా మహిళా కన్వీనర్ కం తదితరులు పాల్గొన్నారు.



## శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



చౌటుప్పల్. శుభ తెలంగాణ :చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13వ వార్డు
శాంతి నగర్ లో శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి
ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, స్థానిక కౌన్సిలర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సుల్తాన్ రాజు,తాడూరి శిరీష పరమేష్, నాయకులు ఉష్కాగుల నాగరాజు, అల్లి క్రిష్ణ, సల్మకొండ నవీన్, జాజుల శివ, బొంగు పాండు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి ఘన నివాళి

- శివర్ల రమేష్ యాదవ్



శుభ తెలంగాణ :చింతపల్లి మండల కేంద్రంలోని 35వ బూతు లో బూతు అధ్యక్షులు మోర వెంకటరమణ ఆధ్వర్యంలో
మహనీయుడి సేవలను గుర్తు చేసుకున్న చింతపల్లి బీజేపీ నాయకులు దీన్ దయాల్ జీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూఅంతోద్యయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన
మార్గదర్శకుడు.రాజకీయాల్లో మానవతా దృక్పథంతో ఉండాలని సూచించిన మహనీయులు భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమంతా ముందుకు సాగాలి వారి ఆశయసాధన కోసం మనమందరం కూడా కృషి చేయాలని అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ ,,బూతు అధ్యక్షులు రాపర్తి సతీష్,కుందేళ్ళ శ్రీశైలం,,కొప్పుల మహేష్ గౌడ్, రజాపురోహిత్ భవానీ తదితరులు పాల్గొన్నారు

06
శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
26 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



# కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ పై పోటీ చేసి గెలుస్తా...

ఐ ఎన్ టి యు సి. రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్...

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం ఇస్తే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేసిగెలుస్తా నని బీసీ సత్తా చాటి చూపిస్తా అని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికసమావేశం లో ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు.గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ. గాంధీభవన్ లో జరిగిన ఓబీసీ సమావేశంలో బీసీలకు 34 సీట్లు ఇవ్వాలని టి పి సి సి ఏఐసీసీని డిమాండ్ చేశామని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి వర్గాన్ని కులాల ను యువకులను మోసం చేశాడని నిరుద్యోగ యువకులను లక్షలాది మంది ని రోడ్లపాలు చేశాడని అన్నారు. అగ్రకులాలు బీసీలకు అవకాశం ఇవ్వకుండా సత్తా లేదని ప్రచార నిర్వహిస్తున్నారని. ఆ ప్రచారం తిప్పి కొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అనుమతిస్తే కెసిఆర్ పై బీసీ బిడ్డగా పోటీ చేసి గెలుస్తానని బీసీ సత్తాను చాటి చూపిస్తానని అన్నారు. నేనొక



కార్మిక నాయకునిగా ఇప్పటివరకు చట్టసభలలో కాలు పెట్టని బీసీ బిడ్డగా ( వడ్డెర)అవకాశం ఇవ్వమని టీపీసీసీని ఏ ఐ సి సి ని సోనియా గాంధీ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ని కోరుకుంటున్నాను బీసీలను ఓటు బ్యాంకుగా చూడొద్దని బీసీల మద్దతు ఉంటే రాజ్యాధికారం వస్తుందని అన్నారు ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.గూడా ఐలయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఏ హమీద్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ యూత్ గణేష్ కమిటీ ఆదర్శం లో మహా అన్నదాన



**శుభ తెలంగాణ :**డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ ఎదురుంగా గణేష్ ఉత్సవాల కమిటీ రాయల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 1200 మంది వరకు భక్తులు పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని భోజనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ రాయల్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వర ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రజలందరిపై గణేష్ స్వామి వారి ఆశీర్వాదాలతో ఉండి సిరి సంపదలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో
రాయల్ యూత్ కమిటీ సభ్యులు లక్కీరాజ్, వినయ్, ఉమేష్, కృష్ణ, విజయ్, ప్రజలు యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న జానయ్యా..




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు బీజేపీ సీనియర్ నాయకులు జానయ్యా తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంతో తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని దేశంలో బిజెపి ప్రభుత్వంలో అణిచివేతకు గురవుతున్న దళితులను గౌరవించి వారిని సంఘంలో గౌరవప్రదంగా జీవించేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి పరంగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంగా నిలిపిందని ఎమ్మెల్యే తెలిపారు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందని వారికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం గౌరీష్, నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సత్తి రెడ్డి,మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైమాండ్ లెలిన్ క్లబ్ షో రూమ్ ని ప్రారంభించిన

టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**తుర్కయాంజాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రైమాండ్ లెలిన్ క్లబ్ బాలాజీ ఫ్యాబ్ మార్ట్ ని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపనింగ్ కమిటీ మెంబెర్ కొత్త కుర్మ శివకుమార్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మ, ఆకుల ఆనంద్, మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు, కొంతం వెంకట్ రెడ్డి, మేతరి దర్శన్, కౌన్సిలర్ ఆకుల మమత,యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ , నాయకులు కుంట గోపాల్ రెడ్డి, రెవల్లే యాదగిరి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**శుభ తెలంగాణ :** జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంలో జక్కుల మృత్యుంజయరావు ఆదిలక్ష్మి లచే మహానదన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు,

## శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు....

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్సీ కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, గాజులరామారం డివిజన్



పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 స్కూల్ గేమ్స్ వాలీబాల్ విజేత వలిగొండ విద్యార్థులు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన 67 వ అండర్ 17 స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలలో బాలికల విభాగంలో వలిగొండ మండల విద్యార్థులు హవా ప్రదర్శించారు.
మొదటి రౌండ్లో మోత్కూరు జట్టు పై ,రెండవ రౌండ్లో రామన్నపేట జట్టు పై ,సెమీఫైనల్ లో గుండాల మండల జట్టు పై, మరియు ఫైనల్ లో బొమ్మలరామారం జట్టుపై విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన క్రీడాకారులను వలిగొండ మండల ఎంపీపీ నూతి రమేష్ , వలిగొండ స్థానిక సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్ , ఎస్పి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , వేములకొండ ప్రధానోపాధ్యాయులు యన్.ప్రభాకర్ మరియు మండల వ్యాయామ ఉపాధ్యాయులు
జి.చండీదాస్,జి.స్వామిరాజ్,%ూ%.మల్లేష్,సత్యవతి జయరాణి,మమత,ఐలయ్య లు అభినందించారు.

## ఇందిరానగర్ కాలనీలో అంగరంగ వైభవంగా గణనాథుని ఉత్సవాలు



- ఇందిరానగర్ సంక్షేమ సంఘం మరియు ఇందిరా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు
- పాల్గొన్న సిపిఐ పార్టీ మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్

**మేడిపల్లి, శుభ తెలంగాణ :**విఘ్నాలను తొలగించే దేవుడు అందరికంటే ముందుగా పూజలు అందుకునే ఆది దేవుడు ఏకదంతుడే అని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. బోడుప్పల్, ఇందిరానగర్ కాలనీ పరిధిలో ఇందిరానగర్ సంక్షేమ సంఘం మరియు ఇందిరా యూత్ క్లబ్ నిర్వహించిన వినాయక మండపం దగ్గర గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమం ప్రారంభించిన తొలి పూజ గణనాథుడికే. అగ్ర పూజ అందుకునే దేవుడు. విఘ్నాలను తొలగించే వాడు వినాయకుడి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరా యూత్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి. అనిల్ కుమార్, యూత్ సభ్యులు ఎం. సతీష్ , పి.రాజేష్ చారి, పీ.ప్రశాంత్, పి.ప్రవీణ్ చారి, వై.శ్రీనివాస్, ఎం.అరుణ్ రెడ్డి, పి.సూర్యధర్ చారి, పి.నవతేజ్ చారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడాకారులకు డ్రెస్ లు ప్రధానం

**శుభ తెలంగాణ :**ఈరోజు మండల పరిషత్ కార్యాలయం మోత్కూర్ నందు శ్రీమతి రచ్చ కల్పన లక్ష్మీ నరసింహ రెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు మరియు నార్మల్ డైరెక్టర్ గారు లు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల క్రీడా విద్యార్థులకు సుమారుగా 8000 రూపాయల క్రీడా దుస్తులు పంపిణీ చేసినారు ఇందులో జిల్లా ప్రాదేశిక సభ్యులు శ్రీమతిగోరు పెల్లి శారద గారు. మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి తీపి రెడ్డి సావిత్రమ్మ గారు. మండల అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి గారు. %ూజు% రామానుజమ్మ. మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ, బాధితుడికి అప్పగించిన పోలీసులు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ప్రజలు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని క్రైమ్ బ్రాంచ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బాబ్యానాయక్, ఎస్సై మారయ్య అన్నారు.పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసేందుకు తీసుకొచ్చిన సెంట్రల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (%జజు×=ూా=ూాూ%) ప్రభావం చూపుతోంది. %జజు×=ూా=ూాూ% సహాయంతో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 3 సెల్ఫోన్లను పోలీసులు తక్కువ సమయంలో రికవరీ చేశారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి సోమవారం పోలీసులు రికవరీ చేసి అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్లో కంప్లైంట్ చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సెల్ఫోన్లను పట్టుకొని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రికవరీ చేసిన పోలీస్ క్రైమ్ కానిస్టేబుల్ నగేష్ , చంద్ర శేఖర్ ను అభినందించడం జరిగింది.

## ఎర్రబెల్లి చారిటబుల్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో తొర్రూర్ రామ ఉపేందర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు



**శుభ తెలంగాణ :**పెద్దవంగర మండలం నుండి వచ్చిన ఉద్యోగార్థులకు దగ్గర ఉండి రిజిస్ట్రేషన్ చేయిస్తున్న ఎంపీపీ ఈదురు రాజేశ్వరి.ఈ కార్యక్రమంలో మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహరెడ్డి, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,సలీదండి సుధాకర్, దుంపల సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ%ఱ%మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య,మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, %దీ=ూ% నాయకులు నునవత్ బాలు,గద్దల కొమురయ్య, మండల యూత్ ఉపాధ్యక్షులు కుకట్ల యాకన్నా,మండల యూత్ సంయుక్త కార్యదర్శి కేశబోయిన సుభాష్,చిట్యాల యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్, మండల యూత్ నాయకులు ధరవత్ ఎల్మా, ధరవత్ నవీన్,పానుగోత్ రఘులాల్,పాశం రమేష్, %ఎం%. చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com